



కరన్‌కోట్ గ్రామసభలో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

జిల్లాలో రూ.850 కోట్ల రుణమాఫీ

1.09 లక్షల మంది రైతులకు లబ్ధి

- తాండూరు అభివృద్ధికి సహకారం అందిస్తా
- ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి

తాండూరు రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 1.09 లక్షల మంది రైతులకు రూ.850కోట్ల రుణమాఫీ చేశామని ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కరన్‌కోట్ గ్రామంలో నిర్వహించిన సభకు ఆయన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేదర్‌రెడ్డి మాట్లాడుతూ తాండూరుకు అధిక నిధులు తీసుకొచ్చి ఎమ్మెల్యేకు సహకారం అందిస్తామన్నారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. అలాగే జినుగుర్తి, ఖాంజాపూర్, ఉద్దండాపూర్, గుండ్ల మడుగుతండా, కోటబాసుపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, డీసీసీబీ చైర్మన్ రవీందర్‌గౌడ్, ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉత్తంచంద్, నాగప్ప, శరణుబసప్ప, వెంకట్రామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నాగార్జున పాల్గొన్నారు.

పరిగి మున్సిపాలిటీ ఐదో వార్డులో..

పరిగి: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినమాటకు కట్టుబడి పని చేస్తుందని చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. పరిగి మున్సిపాలిటీ పరిధిలోని ఐదోవార్డులో జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అమలు నిరంతరంగా జరుగుతుందన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పరిగి జిల్లాలోనే ఆదర్శ పట్టణంగా మారుస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.అశోక్, వైఎస్‌చైర్మన్ ప్రసన్నలక్ష్మీ, పరుశరాంరెడ్డి, ఆర్డీవో వాసుచంద్ర, కమిషనర్ వెంకటయ్య, లాల్‌కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఒకే దేశం- ఒకే విద్యార్థి' ఐడీ నినాదంతో కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన అపార్(ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ)కి అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. దీంతో సజావుగా ముందుకు సాగడం లేదు. విద్యార్థులకు సంబంధించిన ఆధార్ వివరాలతో స్కూల్‌లో నమోదైన వివరాలు కొన్ని సరిపోలకపోవడంతో ఈ ప్రక్రియ ముందుకు కదలడం లేదు. దీంతో ఉమ్మడి జిల్లాలో ఇప్పటివరకు 15 శాతం కూడా నమోదు పూర్తి కాలేదు. మరో వైపు ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఇచ్చిన గడువు కూడా ఈ నెలాఖరుతో ముగియనుంది. గడువు ముగిసే నాటికి అపార్ నమోదు 50 శాతం కూడా పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు.



'అపార్'కు అవరోధాలు!

15 శాతానికి మించని నమోదు

- విద్యార్థుల అడ్మిషన్ రికార్డులు, ఆధార్‌లో తేడాలు
- అక్షర దోషాలు ఉన్నా నమోదుకు ఇబ్బందులు
- తల్లిదండ్రుల అనుమతి తీసుకోవడంలో ఆలస్యం
- ఉమ్మడి జిల్లాలో నత్తనడకన నమోదు

జిల్లాల వారీగా అపార్ నమోదు వివరాలు

	రంగారెడ్డి	మేడ్చల్	వికారాబాద్
విద్యాసంస్థలు	3,275	2,383	1,367
విద్యార్థులు	9,05,740	8,86,224	1,49,257
నమోదు	1,26,000	1,07,303	19,820
శాతం	13.91	12.11	13.28

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం అపార్‌ను ప్రవేశపెట్టే ఉద్దేశం మంచిదే అయినప్పటికీ క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలపై సరైన అధ్యయనం చేయకుండానే హడావిడిగా ఈ ప్రక్రియ చేపట్టడంతో ఆశించిన స్థాయిలో నమోదు కావడం లేదు. అదే విధంగా జూనియర్ కళాశాలల్లో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ కారణంగా వీటి ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ఆపరేటర్లు లేని కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాస్తవానికి అపార్ పేరుతో స్కూల్ నుంచి కళాశాల వరకు చదివే ప్రభుత్వ , ప్రైవేటు విద్యార్థులందరికీ కొత్తగా ప్రభుత్వం జారీ చేసే కార్డు అత్యంత కీలకంగా కానుంది. ఇందులో విద్యార్థుల చదువు ఆరంభం నుంచి

మిగతా 5వ పేజీలో...

అన్నింటికీ ఇదే ప్రామాణికం

కార్డులో ప్రతీ విద్యార్థికి సంబంధించిన వ్యక్తిగత వివరాలతో పాటు కుటుంబ వివరాలను నమోదు చేస్తారు. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు ఎక్కడెక్కడ విద్యాభ్యాసం జరిగింది? ఏ తరగతిలో ఎన్ని మార్కులు వచ్చాయి? అనే వివరాలన్నీ ఇందులో నమోదవుతాయి. ఈ వివరాలు కేవలం కేంద్ర ప్రభుత్వానికి తప్పా ఎవరికీ తెలియకుండా సమాచార భద్రత పాటిస్తారు. విద్యార్థుల ఉన్నత చదువులతో పాటు ఉపకార వేతనాలు, విద్యార్థుల బదిలీ కౌన్సెలింగ్, విదేశీ విద్య, వివిధ ప్రాజెక్టుల రూపకల్పన, ఉద్యోగ, ఉపాధి అవసరాలన్నింటికి ఈ అపార్ కార్డు ప్రామాణికం కానుంది.

సమాచారం

24 నుంచి సదరం క్యాంపులు

వికారాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నిర్వహిస్తున్న సదరం క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. తాండూరు జిల్లా ఆస్పత్రిలో 24న అంగవైకల్యం, 29న చెవిటి, మూగ, 30న బుద్ధిమాంద్యం, వికారాబాద్ జనరల్ ఆసుపత్రిలో 28న అంధులకు, 30న అంగవైకల్యం కలిగిన వారికి క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

దివ్యాంగుల ఆర్థిక స్వావలంబనకు

ప్రత్యేక పథకం

వికారాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల ఆర్థిక స్వావలంభనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టిందని దివ్యాంగులు జీవనోపాధి పొందేవిధంగా దీన్ని రూపొందించినట్లు దివ్యాంగుల జిల్లా అధికారి కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు 24 యూనిట్ల ద్వారా రూ.12 లక్షల సబ్సిడీ మంజూరు చేసిందన్నారు. అర్హులైన దివ్యాంగులు 23వ తేదీ నుంచి ఫిబ్రవరి 2 వరకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీజీ.ఓబీఎంఎంఎస్. సీజీజీ.జీవోవీ.ఐఎన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కనీసం 40 శాతం దివ్యాంగత్వం ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు కలెక్టరేట్‌లోని మహిళా, శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నిరంతరం టాస్క్‌ఫోర్స్ దాడులు : ఎస్పీ

వికారాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నిరంతరంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహిస్తారని ఎస్పీ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యాలాల్ పీఎస్ పరిధిలోని రస్నాం గ్రామ శివారులో అనుమతి లేకుండా కలప రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ని అలాగే విశ్వనాథ్‌పూర్ గ్రామ శివారులో నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నా 4 ఇసుక ట్రాక్టర్లను కూడా సీజ్ చేసి యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగిన, అక్రమ రవాణాలు జరిగిన వెంటనే టాస్క్‌ఫోర్స్ అధికారులకు సంప్రదించాలని తెలిపారు.

వసతిగృహాల్లో మరమ్మతులు పూర్తి చేయాలి

- వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

కొడంగల్/దౌల్తాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): వసతి గృహాల్లో మరమ్మతు పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులను సూచించారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ బాలుర వసతి గృహాలు, నర్సింగ్ కళాశాల వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మరమ్మతు పనులకు అవసరమైన నిధులకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఆయన వెంట కడా అధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరీ, వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.



తిమ్మాయిపల్లిలో అంగన్‌వాడీ కేంద్రంలో కలెక్టర్ ప్రతీక్‌జైన్

అలాగే దౌల్తాబాద్ మండలంలో కేజీబీవీ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల పాఠశాల పరిసరాలు, వంట గదులు, సామగ్రి తదితర వాటిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం తిమ్మాయిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే కొత్తగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం దౌల్తాబాద్ బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ గాయత్రి, ఎస్‌ఐ రవిగౌడ్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బసమ్మ, ఎంపీడీవో శ్రీనివాస్, సుదర్శన్ ఉన్నారు.

అభ్యంతరాలను స్వీకరిస్తాం

వికారాబాద్: అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడం ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదివి వినిపించే అర్హుల జాబితాలో పేర్లు లేకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరమేశ్, కమిషనర్ జాకీర్ అహ్మద్, ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ గోపాల్, నాయకులు పాండు, ప్రతినిధులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పథకాలు అమలు

- డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి,జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలు పార్టీలకతీతంగా అమలు చేస్తామని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. అలాగే ఆరు గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రూ.45 వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. బుధవారం ఆయన పరిగిలో ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు. పరిగిలో మొదటి విడతగా 3,500 ఇళ్లు, ఏప్రిల్ తర్వాత మరో 3,500 ఇళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షేమ కోసం దేశంలోనే ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణలో పథకాలు అమలు చేయడం జరుగుతుంన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్ర, ఏఎంసీ ఛైర్మన్ పరుశరాం రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎం.లాల్‌కృష్ణప్రసాద్, ఎంపీడీవో కరీం, హౌజింగ్ డీఈఈ ముకారం, ఏఈ సుముదాని, బాబయ్య స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

రెండో రోజు 201 సభలు

- 172 గ్రామ, 29 వార్డు సమావేశాలు
- పలు చోట్ల ప్రజల నుంచి నిరసనలు
- అధికారులతో వాగ్వాదం
- నాలుగు పథకాలకు 43,504 దరఖాస్తులు



కోట్‌పల్లి: కరీంపూర్ గ్రామ సభలో అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

వికారాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ కోసం అర్హులను ఎంపిక చేసేందుకు బుధవారం జిల్లాలో మొత్తం 201 చోట్ల గ్రామ, వార్డు సభలు నిర్వహించారు. పంచాయతీల పరిధిలో 172, మున్సిపాలిటీల పరిధిలో 29 వార్డు సభలు జరిగాయి. వికారాబాద్ బల్దియా పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లిలో నిర్వహించిన వార్డు సభకు కలెక్టర్ ప్రతీక్‌జైన్, బొంరాస్‌పేట్ మండలం, బొట్లవాని తండా, దుద్యాల మండలం, గౌరారం సభల్లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ పాల్గొన్నారు. రెండు రోజుల్లో 404 సభలు జరగా, ఈ సభల్లో నాలుగు పథకాల కోసం కొత్తగా 43,504 దరఖాస్తులు వచ్చాయి. రేషన్ కార్డుల కోసం 28,189 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్లకు 10,429, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 3,838, రైతు భరోసాకు 1,048 దరఖాస్తులు వచ్చాయి.

అధికారులపై ప్రజాగ్రహం

కులకచర్ల మండలం, ముజాహిద్‌పూర్‌లో జరిగిన గ్రామ సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. రైతు భరోసా ఇప్పటి వరకు ఇవ్వలేదని, ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ నాయకులకే ఇస్తున్నారంటూ బీఆర్ఎస్ వర్గీయులు ఆందోళన వ్యక్తం చేశారు. కోట్‌పల్లి మండలం, కరీంపూర్, దౌల్తాబాద్ మండలం, సుల్తాన్‌పూర్, దోమ మండలం, మోత్కూర్‌లో జరిగిన గ్రామ సభల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లపైన అధికారులను నిలదీశారు. రేషన్ కార్డుల కోసం ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా అర్హుల జాబితాల్లో తమ పేర్లు ఎందుకు రాలేవని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భూమిలేని నిరుపేదలను ఎంపిక చేయాల్సి ఉండగా, అనర్హులను ఎలా ఎంపిక చేశారంటూ ప్రశ్నించారు.

మేడ్చల్‌లో పలుచోట్ల రసాభాస

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 22(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం జిల్లాలో 2వ రోజు చేపట్టిన గ్రామ సభల్లో పలుచోట్ల రసాభాసగా జరిగాయి. ఉద్దమర్రి గ్రామంలో అర్హుల జాబితాలో అవకతవకలు జరిగాయని మళ్లీ సర్వే చేయాలని గ్రామస్తులు పట్టుబట్టారు. కీసరలో అర్హులకు ప్రాధాన్యతనివ్వలేదంటూ కాంగ్రెస్ నాయకులే అసహనం వ్యక్తం చేశారు. పలు గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయకుండా అనర్హులకు ఎలా మంజూరు చేశారంటూ అధికారులతో గ్రామస్తులు తీవ్ర వాగ్వాదానికి దిగారు. దరఖాస్తు చేసుకుంటే పథకాలు మంజూరు చేస్తామని అధికారులు సర్ధిచెప్పినా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.కాగా, ప్రజలెవరూ ఆందోళన చెందొద్దని అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని మూడుచింతలపల్లి సభలో పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పేర్కొన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న రఘునాథస్వామి

వైద్యాధికారులు సమయపాలన

పాటించాలి

డీఎంహెచ్‌వో రఘునాథస్వామి

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 22(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు ఆరోగ్య కేంద్రాలను బుధవారం జిల్లా వైద్యాధికారి రఘునాథస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో గర్భిణుల పరీక్షలు, ప్రసవాలు, ల్యాబ్ సేవలు, రోగ నిర్ధారణ, ఫార్మసీ స్టాక్‌లు, టీకాలు, మందుల నిల్వల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యాధికారులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. మందుల నిల్వలను పర్యవేక్షించి జిల్లా డ్రగ్స్ స్టోర్ నుంచి అవసరమైన మందులను తెప్పించుకోవాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్

- ఘట్‌కేసర్ పీఏసీఎస్ పాలకవర్గం హర్షం
- 1,230మంది రైతులకు లబ్ధి

5

పెద్దచెరువులో నీళ్లు మాయం!

దొంగ చాటుగా తూముల ఎత్తివేత

- నెల రోజులుగా వృథాగా ప్రవహిస్తున్న నీరు
- ఇప్పటికే 50శాతం ఖాళీ
- వేసవిలో బోరుబావులకు తప్పని గండం
- పట్టించుకోని అధికారులు



పెద్ద చెరువులో తగ్గిన నీటి మట్టం

మేడ్చల్ టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): వేల ఎకరాలకు సాగు నీరు, లక్షల ఎకరాలకు భూగర్భజలాలు అందించడంతో పాటు మూగ జీవుల దాహం తీర్చే మేడ్చల్ పెద్ద చెరువులో నీరు మాయమవుతోంది. చెరువు నీటిని దొగ చాటుగా ఖాళీ చేసే పనిలో పడ్డారు కొందరు. మూసేసిన చెరువు తూములను ఎత్తి నీరును కాల్వల గుండా వృథాగా వదిలేశారు. దీంతో దాదాపు 50 శాతం నీటిమట్టం తగ్గిపోయింది. ఇంత జరుగుతున్నా ఇరిగేషన్, రెవెన్యూ అధికాలు ఆ చెరువు వైపు కన్నెత్తి చూడటం లేదు. తూముల నుంచి విడుదల చేసిన నీరు కాలువల గుండా ప్రవహించి పట్టణంలోని జాతీయ రహదారి పరిసరాల్లో, నిలవడంతో రహదారి సరిసరాలు గుంతలమయంగా మారాయి. కట్ట నుంచి నీరు విడుదల చేసే మూడు తూముల్లో రెండింటిని శాశ్వతంగా మూసేసి కేవలం పెద్ద తూము కాలవ ద్వారా పొలాలకు నీరు వదులుతున్నారు. కాగా ప్రస్తుతం ఆ రెండు తూములను కూడా గుర్తు

మిగతా 8వ పేజీలో...

చేపల వేట కోసమేనా?

ప్రస్తుతం చెరువులో నీటి మట్టం అధికంగా ఉండటంతో చెరువులో చేపలు పట్టేవారు దొంగ చాటుగా చెరువు నీరు ఖాళీ చేయడానికి తూములు ఎత్తేసి నీరును బయటికి వదులుతున్నారన్న ఆరోపణలు వినబడుతున్నాయి. నీటి మట్టం తగ్గితే చేపలు పట్టడం సులభం అవుతుందన్న ఉద్దేశంతో చెరువు నీరును దొంగ చాటుగా ఖాళీ చేసే ప్రయత్నం చేస్తున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో ఇరిగేషన్ శాఖ అధికారులు అందుబాటులో లేక పోవడంతో స్థానికులు ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు.

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మికళ సినీప్లెడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మికళ సినీప్లెడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

దుద్యాల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): లబ్ధిదారులు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. బుధవారం దుద్యాల మండలంలోని గౌరారం, పోలెపల్లి, చెట్టుపల్లి తండాలో గ్రామ సభలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లకు 19, రేషన్ కార్డులకు 167, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 20, రైతు భరోసాకు 66 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ కిషన్‌నాయక్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బాబు, ఏవో హిమబిందు, ఆర్ఐ నవీన్, సీసీ వెంకటయ్యగౌడ్, పులిందర్ పాల్గొన్నారు.

తాండూరు బల్దియాకు కొత్త ఫర్నిచర్



తాండూరు, జనవరి 22(ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపాలిటీకి అసెంబ్లీని తలపించేలా కొత్త ఫర్నిచర్‌ను కొనుగోలు చేశారు. దాదాపు రూ.15 లక్షలు వెచ్చించినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నెల 26న ముగిసే పాలకవర్గ సమావేశాల కోసమని తెప్పించారని సమాచారం. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు, కార్మికులకు జీతాలు జమ కాలేదు. మూడు రోజుల్లో ముగిసేదానికి ఇంత ఖర్చు చేయాల్సిన అవసరమా అని పలువురు చర్చించుకుంటున్నారు. అవసరం లేని వాటికి ఇంజినీరింగ్ అధికారులు ప్రాధాన్యతనిస్తూ నిధులు ఖర్చు చేస్తున్నారు. అడిగే వారు లేరని మున్సిపల్ అధికారులు ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు


మాట్లాడుతున్న ఆర్డీవో చంద్రకళ

చేవెళ్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అర్హులైన వారందరు ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ప్రతీ ఒక్కరికి పథకాలు వర్తింపజేస్తామని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ తెలిపారు. ప్రజాపాలన గ్రామసభల్లో భాగంగా బుధవారం చేవెళ్ల మండలం చేవెళ్ల, ఊరెళ్ల, అంతారం, కేసారం, రేగడిఘనాపూర్, తల్లారం, రామన్నగూడ, కమ్మెర, నాన్‌చెరువు, దామరిగిద్ద, బస్తేపూర్, ఎన్కెపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. అంతారం సభలో ఆర్డీవో పాల్గొన్నారు. పథకాలకు సంబంధించి వినతిపత్రాలను స్వీకరించారు. తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు. ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సమస్యలపై నేరుగా ఫోన్ చేయొచ్చు

ప్రజలకు చేరువుగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



పరిగి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు మరింత చెరువ అయ్యేందుకు శ్రీకారం చుట్టారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నప్పటికీ, తనను కలిసే అవకాశం లేనివారు నేరుగా ఫోన్ చేసి సమస్యను చెప్పుకునే అవకాశం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆంధ్రజ్యోతికి తెలిపారు. దీనికి సంబంధించి ఫోన్‌నంబర్, స్కాన్‌తో ఉన్న బ్రోచర్‌ను మంగళవారం పరిగిలో విడుదల చేశారు. ప్రభుత్వ పథకాలు, వ్యక్తిగత సమస్యలతోపాటు, గ్రామాల్లో ముఖ్యమైన సమస్యలపై నేరుగా ఫోన్ చేసి తెలపవచ్చు. ప్రజలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు 07948058577 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ఫోన్ చేసిన వ్యక్తి వివరాలు, సమస్యపై రిజిస్టర్‌లో నమోదు చేసుకుంటామని పేర్కొన్నారు.

అందుబాటులోకి అనంతగిరి ఘాట్‌రోడ్డు

వికారాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అనంతగిరి నుంచి కేరెళ్లి మార్గంలో ఘాట్ రోడ్డులో రోడ్డు పనులు గత కొద్ది రోజులు గా జరుగగా ప్రస్తుతం అందుబాటులోకి వచ్చింది. గతంతో ఈ దారి గుండా వెళ్లే వారు బుగ్గ మీదుగా రాకపోకలు సాగించగా ప్రస్తుతం ఘాట్ రోడ్డులో సీసీ రోడ్డు పనులు పూర్తి కావడంతో ఈ దారి గుండా వాహనాలు వెళ్లేందుకు వీలు కల్పించారు. దీంతో ప్రస్తుతం అనంతగిరి నుంచి కేరెళ్లికి ఈ దారి గుండా వాహనాలు వెళుతున్నాయి.

పరిగిలో హౌజింగ్ డీఈఈ కార్యాలయం

పరిగి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): గృహనిర్మాణ శాఖ తిరిగి వచ్చేసింది. గతంలో ఈ శాఖను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా తొలిగించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని అమలు చేస్తున్నది. ఇందులో భాగంగానే గృహనిర్మాణ శాఖను తిరిగి తీసుకొచ్చింది. పరిగిలో సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించనుంది. డీఈఈ, ఏఈఈ పోస్టులను కేటాయిచింది. పరిగి డీఈఈగా ముకారం, ఏఈఈగా సముదానిలను నియమించింది. ఈ మేరకు పరిగి డీఈఈ, ఏఈలుగా వారు బాధ్యతలు స్వీకరించారు. త్వరలో కార్యాలయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.

లో దుస్తుల్లో నిషేధిత లైటర్లు

శంషాబాద్ రూరల్,జనవరి22(ఆంధ్రజ్యోతి): విమానంలో లోదుస్తుల్లో మూడు నిషేధిత లైటర్లు తీసుకెళ్తున్న యువతిని ఆర్జీఐఏ పోలీసులు పట్టుకున్నారు. సీఐ బాల్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం... బీహార్‌కు చెందిన యువతి (21) బుధవారం ఉదయం 7.30 గంటలకు ఇండిగో విమానంలో ముంబై వెళ్లడానికి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. సీఐఎస్ఎఫ్ అధికారుల తనిఖీల్లో యువతి లోదుస్తుల్లో లైటర్లను గుర్తించి ఆమెను అదుపులోకి తీసుకుని ఆర్జీఐఏ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే అంతర్జాతీయ విమానాల్లో లైటర్లు తీసుకెళ్లేందుకు అనుమతి ఉంది కానీ, డొమెస్టిక్ విమానాల్లో లైటర్లు తీసుకెళ్లే అవకాశం లేదని పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం

షాద్‌నగర్, జనవరి 22(ఆంధ్రజ్యోతి) గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. బుధవారం షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన 61మంది లబ్ధిదారులకు రూ.22లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన షాద్‌నగర్‌లో అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని వసతులు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ గురించి చైతన్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.

త్వరలో ఆర్టీసీ ఉద్యోగులకు హెచ్ఆర్ఏ పెంపు

త్వరలో ఆర్టీసీ ఉద్యోగులకు హెచ్ఆర్ఏ పెంచే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే శంకర్ వెల్లడించారు. బుధవారం షాద్‌నగర్ ఆర్టీసీ డిపోలో షాద్‌నగర్ మీదుగా వెళ్లే మహబూబ్‌నగర్, నారాయణపేట, కర్నూల్ బస్సులను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీని లాభాల బాటలో నడిపించడమే కాకుండా ఉద్యోగుల భద్రతకు సంబంధించి అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

శిక్షణ పొందిన వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

ఆమనగల్లు, జనవరి 22(ఆంధ్రజ్యోతి) : తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులకు బుధవారం ఉద్యోగ నియామక పత్రాలు అందజేసినట్లు టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. 300 మంది ఈడబ్ల్యూఎస్ కేటగిరీ విద్యార్థులకు టాస్క్ ఆధ్వర్యంలో టెక్నికల్ సాఫ్ట్ స్కిల్ విభాగంలో రెండు నెలల పాటు ఉచిత శిక్షణ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. యూబీఎస్ కంపెనీ ఇంటర్వ్యూ ప్రక్రియలో 63 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన ఆరు లక్షల వార్షిక ప్యాకేజీ ఉంటుందని సుంకిరెడ్డి వివరించారు. బుధవారం టాస్క్ కార్యాలయంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్‌సిన్హాతో కలిసి ఉత్తర్వులుఅందజేసినట్లు రాఘవేందర్‌రెడ్డి చెప్పారు.

భక్తులకు చేరువలో కేదార్‌నాథ్

ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్ టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్ ఆలయాన్ని తలపించేలా ఎల్లంపేటలో కేదార్‌నాథ్ ఆలయాన్ని నిర్మించటం అభినందనీయమని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. దక్షిణేశ్వర్ కేదారినాథ్ మందిర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని ఎల్లంపేట గ్రామంలో నిర్మిస్తున్న పంచ కేధార్ మందిర్ నందిశిల నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేదార్‌నాథ్ ఆలయం మాదిరిగా నిర్మిస్తున్న ఈ ఆలయానికి భవిష్యత్తులో మంచి గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ జైపాల్ సింగ్ ఠాగూర్, బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి జిల్లా నాయకులు గౌరారం జగన్ గౌడ్, అమరం మోహన్‌రెడ్డి, దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, కృష్ణ గౌడ్, శైలజ హరినాథ్, రేణుక జగన్ గౌడ్, వెన్నల రామకృష్ణుడు, కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

ఆలయం నిర్మించొద్దంటూ నోటీసులు

కేదార్‌నాథ్ ఆలయ నిర్మాణం చేపట్టవద్దంటూ ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ఆలయ కమిటీ దక్షిణేశ్వర్ కేదార్‌నాథ్ మందిర్ ట్రస్ట్‌కు నోటీసులు జారీ చేసింది. కేదార్‌నాథ్ ఆలయ గౌరవం, ప్రతిష్ట, ఆదరణకు భంగం కలిగించేలా ఆలయం నిర్మించవద్దంటూ, వెంటనే నిర్మాణ పనులు నిలిపివేయాలని నోటీసులు జారీ చేసింది. స్పందించిన దక్షిణేశ్వర్ కేదార్‌నాథ్ మందిర్ కమిటీ ఫౌండర్ జైపాల్ సింగ్ ఠాగూర్ కేదార్‌నాథ్ ఆలయంతో ఇక్కడ నిర్మిస్తున్న ఆలయానికి ఎలాంటి పొంతన ఉండదని వివరణ ఇచ్చి పనులు ప్రారంభించారు.



భూమిపూజ చేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

నేడు ఆదిభట్లకు మంత్రి కోమటిరెడ్డి

ఆదిభట్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గురువారం ఉదయం 11.30 గంటలకు ఆదిభట్ల మున్సిపాలిటీలో పర్యటించనున్నారు. ఆదిభట్ల నుంచి మంగల్‌పల్లి వరకు రూ25 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి శంకుస్థాపన చేస్తారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొంటారు.

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి



కేశంపేట, జనవరి 22(ఆంధ్రజ్యోతి): సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. కొండారెడ్డిపల్లిలో బుధవారం బీఆర్ఎస్ యువ నాయకుడు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందించారు. కేశంపేట సీఐ బీపీ చెక్ చేయించుకున్నారు. అంతకుముందు మాజీ ఎంపీపీ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల ప్రజలకు యువత ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ గౌడ్‌ను అభినందించారు. మాజీ జడ్పీటీసీ నర్సింగ్‌రావు, ప్యాక్స్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, ఏఎంపీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, కొత్తపేట మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, పార్టీ మండలాధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, పామ్ అంజిరెడ్డి, యారం శేఖర్ రెడ్డి, దశరత్, అంజయ్య, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

అపార్‌కు అవరోధాలు!

(5వ పేజీ తరువాయి)

చివర వరకు అన్ని వివరాలను పొందుపరుస్తున్నారు. కార్డులో ప్రతి విద్యార్థికి ఆధార్ వలే 12 అంకెల విశిష్ట సంఖ్య ఉంటుంది. విద్యార్థికి ఆధార్ ఎంత ముఖ్యమో అపార్ కూడా అంతే ముఖ్యమని చెప్పాలి.

10 నుంచి 15 రోజుల సమయం

ఇప్పటి వరకు దీనిపై ఎవరికీ పెద్దగా ఇబ్బందులు ఎదురుకాకపోవడంతో వీటిని సవరించుకోలేదు. ఇపుడు అపార్ నమోదులో పొరపాట్లు బయటకు వస్తున్నాయి. దీంతో 50 శాతానికిపైగా పిల్లలకు యూడైస్ ప్లస్ ఆధార్‌తో సరిపోవడం లేదు. ఈ కారణంగా అపార్ నమోదు కావడం లేదు. విద్యార్థుల ఆధార్ కార్డుల్లో తప్పులు సవరించేందుకు కనీసం 10 నుంచి 15 రోజుల సమయం పడుతోంది. అలాగే పాఠశాల రిజిస్టర్‌లో తప్పుగా నమోదైన వివరాలను సవరించాలంటే కూడా దాదాపు ఇదే సమయం పడుతోంది. మండల వనరుల కేంద్రంలో కోఆర్డినేషన్ ద్వారానే అడ్మిషన్ రిజిస్టర్‌లో జరిగిన పొరపాట్లు సరిదిద్దే ఆస్కారం ఉంది. అయితే ఇందుకోసం విద్యార్థుల వివరాలన్నీ తీసుకుని సంబంధిత స్కూల్ ఉపాధ్యాయులు తప్పనిసరిగా మండల వనరుల కేంద్రానికి రావాల్సి ఉంటుంది. ఉపాధ్యాయులకు అంత సమయం లేకపోవడంతో మరింత ఆలస్యమవుతోంది.

ఎదురవుతున్న సమస్యలు ఇవే

అపార్ ప్రక్రియ సకాలంలో పూర్తయ్యే అవకాశాలు ఏ మాత్రం కనిపించడం లేదు. విద్యార్థులకు సంబంధించిన అడ్మిషన్ రికార్డులో వివరాలు ఆధార్‌లోని వివరాలతో సరిపోలకపోవడమే అసలు సమస్యగా మారింది. అలాగే అపార్ కార్డులో వివరాల నమోదుకు తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి. చాలా మంది సమాచార, సమన్వయ లోపంతో అంగీకార లేఖ అందించకపోవడంతో వివరాల నమోదుకు అడ్డంకిగా మారుతోంది. వాస్తవానికి అడ్మిషన్ రికార్డులో వివరాల ఆధారంగా యూడైస్ ప్లస్‌ను విద్యాశాఖ వందశాతం పూర్తిచేసింది. ఇదే సమయంలో అపార్ నమోదు మాత్రం అంత సులువుగా పూర్తి కావడం లేదు. ఆధార్‌లో ఇంటి పేరు, లేదా చిరునామాలో ఒక్క అక్షరం తేడా ఉన్నా అపార్‌లో నమోదు కావడం లేదు. ఆధార్ సవరించాలంటే పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం కచ్చితంగా కావాలి. అనేక మంది చిన్నపిల్లలకు పుట్టిన ఏడాదిలోనే ఆధార్ తీసుకుంటున్నారు. ఇందులో పేర్లు, వివరాలను సరిగా నమోదు చేయడం లేదు. అలాగే మరికొందరు అయిదేళ్ల తరువాత స్కూల్‌కు పంపే సమయానికి పేర్లు మార్చుకుంటున్నారు. ఇవికాక వివరాలు నమోదు సమయంలో చిన్న చిన్న అక్షరదోషాలతో పేర్లు, చిరునామాలు నమోదవుతున్నాయి.

రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్



మాట్లాడుతున్న చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి

ఘట్‌కేసర్, జనవరి 22: ఎట్టకేలకు ఘట్‌కేసర్ సహకార సంఘంలో గతంలో రుణాలు పొందిన రూ. 2లక్షలలోపు రుణం ఉన్న రైతులందరికీ రుణమాఫీ అయ్యిందని సహకార సంఘం చైర్మన్ సిగిరెడ్డి రాంరెడ్డి అన్నారు. బుధవారం సహకార సంఘం కార్యాలయంలో ఆయన డైరెక్టర్లతో కలిసి మాట్లాడుతూ రుణమాఫీపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందినట్లు తెలిపారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడానికి కొంత సమయం పడుతుందని పేర్కొన్నారు. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న రైతన్నలకు ప్రభుత్వం శుభవార్త చెప్పిందన్నారు. ఘట్‌కేసర్ సహకార సంఘంలో 1,230 ఖాతాలు ఉండగా అందులో రూ.లక్ష వరకు ఉన్న రైతులు 907 మంది, రూ.1.5 లక్షల వరకు ఉన్న రైతులు 201మంది, రూ.2 లక్షల వరకున్న వారు 122 మంది ఉన్నట్లు తెలిపారు. ఘట్ కేసర్ సహకార సంఘంలో రైతులకు రుణమాఫీ జరుగకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి, ఎండీ రహుల్‌రాజ్, డైరెక్టర్లు రేను లక్ష్మారెడ్డి, జిల్లాల పోచిరెడ్డి, సీహెచ్ ధర్మారెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, జడిగె రమేష్, వెంకటేష్, ఇటికాల రామకృష్ణారెడ్డి, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి



మాట్లాడుతున్న మల్లేష్‌పటేల్

షాబాదూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు మల్లేష్ పటేల్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మన్నెగూడలో బీజేపీ మండల అధ్యక్షుడు తుంపల్లి రాఘవేందర్ ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటేందుకు నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షుడు సిద్ధంగా ఉండాలని సూచించారు. గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటన్న, బీజేపీ నాయకులు జంగయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు శ్రీశైలం, షాబాదూరు మండల ఉపాధ్యక్షుడు నర్సింహులు, షాబాదూరు బూత్ అధ్యక్షుడు సుభాన్, మండల ఉపాధ్యక్షుడు కృష్ణ, బూత్ అధ్యక్షులు సత్యనారాయణ, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యంప్రియులకు బంపరాఫర్

మేడ్చల్ టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్‌లో వైన్‌షాపుల యజమానులు బంపరాఫర్ ప్రకటించారు. నిల్వ ఉన్న, ఎక్స్‌పైరీకి దగ్గర్లో ఉన్న బీర్ల రేటును భారీగా తగ్గించి అమ్ముతున్నారు. రూ.220 ఉన్న బీరు బాటిల్‌ను ఏకంగా రూ.150కి విక్రయిస్తున్నారు. అయినా మందుబాబులు ముందుకురావడం లేదు. స్టాక్ అమ్ముకోవడానికి వేసే ఎత్తుగడ అని మద్యంప్రియులు మండిపడుతున్నారు. గడువు ముగిసే బీర్లను విక్రయించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్న వైన్‌షాపులపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కుర్మిద్దలో పైప్‌లైన్‌కు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



యాచారం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుర్మిద్ద గ్రామంలో గల 1,2వ వార్డుల్లో ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులపై బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో కుర్మిద్దలో తాగునీటి కటకట శీర్షికన ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో జి.నరేందర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాజులు స్పందించారు. డీఈ రాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుభాష్ గ్రామంలో పర్యటించారు. మూడు చోట్ల పైప్‌లైన్‌కు మరమ్మతులు చేశారు. నల్లాలకు, పైప్‌లకు సింగిల్‌ఫేజ్ మోటార్లు పెడితే మోటార్లను సీజ్ చేయాలని డీఈ రాజు పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. కృష్ణానీటిలో బోరు వాటర్ కలిపి ప్రజలకు పంపిణీ చేయరాదని ఆదేశించారు.


పోరాట యోధుడు సర్వాయి పాపన్న

ఆమనగల్లు, జనవరి 22(ఆంధ్రజ్యోతి): సర్దార్ సర్వాయి పాపన్న పోరాట యోధుడని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీ కంతమహేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఈనెల 31న నిర్వహించే బహుజన విప్లవ వీరుడు, పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతంపై బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. తాలుకా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కంతమహేశ్వర దేవాలయ చైర్మన్ చుక్కా అల్లాజీ గౌడ్, ప్రధాన కార్యదర్శి గంగ రవీందర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కార్యక్రమ విజయవంతంపై చర్చించారు. అనంతరం గౌడ సంఘం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించి అభినందించారు. పాపన్న విగ్రహావిష్కరణ ఆహ్వాన పత్రికను నిర్వాహకులు ఆయనకు అందజేశారు. గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, నాయకులు గజ్జె పెద్ద బాలకృష్ణ, ఆమనగల్లు మండల అధ్యక్షుడు చుక్క నిరంజన్‌గౌడ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి సతీష్ గౌడ్, సంఘం నాయకుఉల తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

లక్ష డప్పుల సదస్సును విజయవంతం చేయాలి



మాదిగ కళాబృందం రథయాత్రలో నాయకులు

మహేశ్వరం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ కోసం సాగే అంతిమ లక్ష్య సాధనలో భాగంగా నిర్వహించే హైదరాబాద్ సదస్సుకు వేల గొంతులు, లక్ష డప్పులతో చీమల దండులా కదం తొక్కాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల బాధ్యులు బక్కని రవి, మండలాధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగల ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కొళ్లపడకల్, దుబ్బచర్ల, పోరండ్ల, సుభాన్‌పూర్, మాణిక్యమ్మగూడ గ్రామాల్లో మాదిగ కళాబృదం రథయాత్ర నిర్వహించారు. విజయవంతానికి ఈ నెల 28న మహేశ్వరంలో నిర్వహించే సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే సభకు చీమల దండులా మాదిగలందరూ తరలివచ్చి వర్గీకరణ వద్దంటున్న వారికి మాదిగల సత్తా ఏంటో చూపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు వత్తుల రఘుపతి, చంద్రయ్య, నందం, బక్కని రవి, గణేష్, నర్సింహ, మద్దిలేటి మాదిగ, ప్రశాంత్, ఆగమయ్య, జంగయ్య, స్వామి, ఉపేంద్ర, శంకరయ్య, నర్సింహ, శ్రీహరి, చందు, యాదగిరి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు మరమ్మతులు చేయాలి

ఆమనగల్లు, జనవరి 22(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలోని జంగారెడ్డిపల్లి నుంచి పోలెపల్లి గేటు మీదుగా మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి వరకు పాడైన బీటీ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేసి డబుల్ రోడ్డుగా విస్తరించాలని పోలెపల్లి గ్రామస్థులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని కోరారు. బుధవారం పోలెపల్లిలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్యేకు మాజీ ఉప సర్పంచ్ దారెడ్డి అంజన్ రెడ్డి , ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవిల ఆధ్వర్యంలో నాయకులు, గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. మూడు జిల్లాలను కలిపే బీటీ రోడ్డు ఏళ్ల కాలంగా నిర్వాహణ లేక పూర్తిగా పాడై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వారు పేర్కొన్నారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేయించడంతో పాటు డబుల్ రోడ్డుగా విస్తరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నాయకులు జగన్, కృష్ణనాయక్, బాల్‌రామ్, అభినవ్ రెడ్డి, ఫరీద్, మహేశ్, నాజర్, ప్రేమలత, జయమ్మ, నాగమణి, గోవర్ధన్ రెడ్డి, శ్రీశైలం, జగన్, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

చేవెళ్ల, జనవరి 22(ఆంధ్రజ్యోతి): వాహనదారులు నెంబర్ ప్లేట్లు లేకుండా రోడ్లపై డ్రైవ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై సంతోష్‌రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం చేవెళ్ల పట్టణ కేంద్రంలో చేవెళ్ల పోలీస్‌లు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 25 మందికి చలాన్లు విధించినట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో చాలా వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేవని తెలిపారు. మరికొందరు చాలా కాలంగా తమ బైక్‌లకు నెంబరు వచ్చినా పెట్టుకోలేని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ కానిస్టేబుళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


యాలాల: అగ్గనూరులో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి


కులకచర్ల: కుసుమ సముద్రంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు


తాండూరు ప్రజాపాలనలో బీఆర్ఎస్ కౌన్సిలర్, కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం

ఊరూరా గ్రామసభలు

రెండో రోజు కొనసాగిన గ్రామ, వార్డు సభలు ● పలు చోట్ల రసాభాస.. ● అధికారులను నిలదీసిన ప్రజలు

యాలాల, జనవరి 22, (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం యాలాల మండల పరిధిలోని అగ్గనూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంజయ్య, ఎంపీడీవో పుష్పలీల, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, అన్నసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ధారూరు: ధారూరు పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక అధికారి మల్లేశం కోసం గ్రామ సభకు వచ్చిన ప్రజలు, వివిధ శాఖల అధికారులు ఎదురుచూడాల్సి వచ్చింది. ఉదయం 9 గంటలకు గ్రామ సభ ఉండగా 10.01 గంటలకు రావటంతో సభ గంట ఆలస్యంగా ప్రారంభమైంది. రేషన్ కార్డులకు 186, పేర్లు నమోదుకు 110, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 45, ఇందరమ్మ ఇళ్ల కోసం 78 దరఖస్తులు వచ్చాయి.

మూడుచింతలపల్లి: కేశవరం, మూడుచింతలపల్లి, లింగాపూర్ తండా, ఉద్దెమర్రి, కొల్తూర్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలో ఇళ్లు ఉన్న వారికి, ఒకే కుటుంబంలో ముగ్గురికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విజేందర్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, ఎంపీవో మంగతయారు, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ సరస్వతీ పాల్గొన్నారు.

కులకచర్ల: చాపలగూడెం, కుసుమ సముద్రం, ముజాహిద్‌పూర్ తదితర గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ మొగులయ్య పాల్గొన్నారు.

తాండూరు: తాండూరు గ్రీన్ సిటీలోని ప్రజాపాలన వార్డు సభలో కాంగ్రెస్ నేతలు, బీఆర్ఎస్ కౌన్సిలర్ మధ్య వాగ్వివాదం జరిగింది. కాంగ్రెసోళ్లు దొంగలంటూ బీఆర్ఎస్ కౌన్సిలర్ వరాల శ్రీనివాస్‌రెడ్డి అనడంతో కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం జరిగింది. వార్డులో ప్రొటోకాల్ పాటించడం లేదని చైర్‌పర్సన్ స్వప్న, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి మధ్య వాగ్వివాదం జరిగింది. పోలీసులు జోక్యం చేసుకొని సద్ది చెప్పారు.

బంట్వారం: ఇందిరమ్మ భరోస పథకాలకోసం అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలని బంట్వారం ఎంపీడీవో రాములు అన్నారు. నాగ్వారంలో 45, సల్బత్రాపూర్‌లో 313, బస్వాపూర్‌లో 120, దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు.

కోట్‌పల్లి: మండలంలోని ఒగ్లపూర్, కొత్తపల్లి, లింగంపల్లి, కరీంపూర్, బార్వాద్‌తండా, కంకణాలపల్లి, జిన్నారంలో గ్రామసభలు నిర్వహించినట్లు ఎంపీడీవో డానియల్ తెలిపారు. ప్రజల నుంచి పదుల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయన్నారు.


కీసర: పేర్లు జాబితాలో లేవని ఎంపీవో నందకిషోర్‌ను నిలదీస్తున్న కీసర గ్రామస్తులు

మోమిన్‌పేట్: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరవుతాయని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య అన్నారు. ఎన్కతల, టేకులపల్లిలో గ్రామసభలు జరిగాయన్నారు.

దోమ: మండలంలోని బుద్లాపూర్, పలుగు తండా, బడెంపల్లి, దొంగ ఎన్కెపల్లి, దోర్నాలపల్లి, కొండయపల్లి, మైలారం, మోత్కూర్ తదితర గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించినట్లు తహసీల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో మహేశ్‌బాబు, ఏవో ప్రభాకర్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహులు తెలిపారు. మోత్కూర్ జాబితాలో అనర్హుల పేర్లు ఉండడంపై మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

నవాబుపేట: లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహిస్తుందని తహసీల్దార్ జయరాం తెలిపారు. మీనపల్లి, ముబారక్‌పూర్ గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.

బొంరాస్‌పేట్: లబ్ధిదారులకు పథకాలు మంజూరవుతాయని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. మండలంలోని బొట్లవనితండా గ్రామ సభలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.

మేడ్చల్ టౌన్: సోమారం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన సభలో స్థానికులు అధికారులను, అధికార పార్టీ నాయకులను నిలదీశారు. ఇందిరమ్మ, రైతు భరోస పథకాలు, రేషన్ కార్డుల లబ్దిదారుల ఎంపికలో స్థానికేతరులు అధికంగా ఉన్నారంటూ ఆరోపించారు. స్పందించిన అధికారులు పరిశీలిస్తామన్నారు.

శామీర్‌పేట: మండలంలోని లాల్‌గడిమలక్‌పేట, పొన్నాల్ గ్రామాల్లో ఎంపీడీఓ మమతాబాయి ఆధ్వర్యంలో ఎంపీఓ వినూత్న, తదితర శాఖల అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. తూంకుంట మున్సిపల్ పరిధిలో కమిషనర్ వెంకటగోపాల్ ఆధ్వర్యంలో వార్డు సభలు నిర్వహించారు.

ఘట్‌కేసర్ రూరల్: అర్హులందరికి సంక్షేమ పథకాలు అందు తాయని ఎంపీడీవో గీతారెడ్డి తెలిపారు. బుధవారం అవుషాపూర్, ఘనాపూర్, వెంకటాపూర్‌లో నాలుగు గ్యారంటీలపై గ్రామసభలు నిర్వహించారు. రేషన్‌కార్డుల జాప్యంపై గ్రామస్తులు అధికారులను నిలదీశారు.

కీసర: మండలంలోని కీసర, చీర్యాల్‌లో గందరగోళం నెలకొంది. తమ పేర్లు జాబితలో లేవని పలువురు అధికారులను నిలదీశారు.

బషీరాబాద్: ప్రతీ కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని నవాంద్గీ పీఏసీఎస్ చైర్మన్ ఎ.వెంకట్‌రాం రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి అన్నారు. జీవన్గి, మంతన్‌గౌడ్ గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, తహసీల్దార్ వెంకటేష్ పాల్గొన్నారు.


బొంరాస్‌పేట్: బొట్లవనితండాలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

దౌల్తాబాద్: బుధవారం నీటూర్, మాటూర్, గుండాల్, దేశాయిపల్లి, కొడేడ్, బాలంపేట్, అంతారం, సుల్తాన్‌పూర్ గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. సుల్తాన్‌పూర్‌లో కొంత మందికే ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం పేర్లు రావడం ఏంటని ప్రజలు ప్రత్యేకాధికారి శివసాయి తేజను నిలదీశారు.

దుద్యాల: అర్హులైన లబ్ధిదారులు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. బుధవారం దుద్యాల మండలంలోని గౌరారం, పోలెపల్లి, చెట్టుపల్లి తండాలో గ్రామ సభలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లకు 19, రేషన్ కార్డులకు 167, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 20, రైతు భరోసాకు 66 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ కిషన్‌నాయక్ తెలిపారు.

కొడంగల్ రూరల్: గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఉషశ్రీ కోరారు. ఇందనూర్‌లో జాబితాలో పేర్లు రాని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఘట్‌కేసర్: అర్హులందరికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 7, 8, 10, 11వ వార్డులలో జరిగిన ప్రాజాపాలన వార్డు సభల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. 11వ వార్డులో ముగ్గురికే రేషన్ కార్డులు మంజూరవడం ఏంటని ప్రశ్నించారు. కార్యక్రమాలలో కమిషనర్ చంద్రశేఖర్, వైస్ చైర్మన్ మాధవరెడి పాల్గొన్నారు.

కోట్‌పల్లి: అనర్హులకే ప్రభుత్వ పథకాలు అందుతాయ అర్హులైన లబ్దిదారులకు మాకు రావా అని కోట్ పల్లి మండలంలోని కరీంపూర్, గ్రామంలో ని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నిర్వహించిన ప్రజాపాలనలో ని గ్రామసభలో ప్రజలు, అధికారులను నిలదీశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, లబ్దిదారులకు ఇవ్వాలని ఉన్నవారికే లిస్టులో పేర్లు రావడంతో అసలైన లబ్దిదారులను గుర్తించాలని ఆవేదన వ్యక్తం చేసిన ప్రజలకు అధికారులు, పోలీసులు నచ్చ చెప్పారు.


మేడ్చల్ టౌన్: సభలో అధికారులు, నాయకులను నిలదీస్తున్న స్థానికులు


బషీరాబాద్: జీవన్గి గ్రామ సభలో మట్లాడుతున్న నవాంద్గీ పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి


ఘట్‌కేసర్: అంబేద్కర్‌నగర్ వార్డు సభలో మాట్లాడుతున్న చైర్ పర్సన్ ముల్లి పావని

బడి బయటి పిల్లల గుర్తింపు

దుద్యాల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముచ్చుకుంట తండాలో బుధవారం ఇద్దరు బడీడు పిల్లలను గుర్తించినట్లు సీఆర్‌పీ రాందాస్ తెలిపారు. తండాకు చెందిన నాలుగో తరగతి చదువుతున్న మేనక, ఆరో తరగతి చదువుతున్న అమృత బడి మానేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులతో మాట్లాడి వారిని పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఉపాధ్యాయుడు వెంకటేశ్ ఉన్నారు.

కులకచర్లలో..

కులకచర్ల: కులకచర్లలో అధికారులు సర్వే నిర్వహించారు. విద్యార్థులు ఆర్బాస్, మహేశ్ పాఠశాలకు వెళ్లడం లేదని గుర్తించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఆర్బాస్‌ను 7వ తరగతిలో, మహేశ్‌ను 9వ తరగతిలో చేర్పించారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు అంజిలయ్య, సీఆర్‌పీ గంగ్యానాయక్ తదితరులున్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌడాపూర్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం చౌడాపూర్ మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లటి అశోక్, నాగరాజు, భీమ్‌రెడ్డి, తహసీల్దార్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

బొంరాస్‌పేట్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సీనియర్ ప్రాంతీయ సంచాలకురాలు అనురాధ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. రోజూ ఆస్పత్రికి రోగులు ఎంత మంది వస్తున్నారని వైద్యుడు హేమంత్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో వెంకటరమణ, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రవీందర్‌యాదవ్,, వైదుఖ్యుడు అక్షయ్, సిబ్బంది శివరాజ్ పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు

బషీరాబాద్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): నవాల్గ గ్రామంలో రూ.2 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను బీజేపీ మండల అధ్యక్షులు జగన్‌ముదిరాజ్ బుధవారం ప్రారంభించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యూ.రమేష్‌కుమార్ చొరవతో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఈ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అంతకుముందు బషీరాబాద్ ఎస్ఐ పి.శంకర్‌ను కలిసి సన్మానించారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ గిర్మాపూరం రాఘవేందర్, ధన్‌సింగ్ పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

కులకచర్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): కులకచర్ల మండలంలో కొత్తగా విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించనున్నారు. తిరుమలాపూర్ గ్రామ పరిధిలోని గేటు దగ్గర ప్రభుత్వ భూమి సర్వే నం.161లో ఎకరా 10 గుంటల భూమిని ఎంపిక చేశారు. గ్రామ సభల్లో భాగంగా గురువారం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా ఏఈ అహ్మద్ స్థలాన్ని బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో స్థానికులు వెంకటయ్యగౌడ్, శివకుమార్ గౌడ్, విద్యుత్ కాంట్రాక్టర్ ఉమాశంకర్‌గౌడ్ ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మేడ్చల్ టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): 23వ వార్డులో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి బుధవారం ప్రారంభించారు. కమిషనర్ నాగిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ కౌడె మహేష్, మర్రి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

కోట్‌పల్లి: మండల పరిధిలోని రాంపూర్‌లో రూ.10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శశికాంత్ తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చొరవతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. మాధవ్, మహేశ్వర్ రెడ్డి ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

పరిగి,జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పరిగి పట్టణంలోని ముదిరాజ్‌వాడకు చెందిన టప్ప భీమయ్య(60) మంగళవారం చిగురాల్‌పల్లిలోని బంధువుల వద్దకు వెళ్లి తిరిగి రాత్రి ఇంటికి వచ్చేందుకు బయలుదేరాడు. బుధవారం సాయంత్రం పరిగి శివారులోని వేణుగోపాలస్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు పక్కన చిన్నపాటికాలువలో పడి ఉన్న మృతదేహాన్ని స్థానికులు గుర్తించి కుటుంబీలకు సమాచారం ఇచ్చారు. అనంతరం మృతదేహాన్ని గుర్తించి అక్కడినుంచి ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

కొడంగల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): కోస్గి ఇంజినీరింగ్ కళాశాలలో జేఎన్‌టీయూ బీటెక్ విద్యార్థులకు మొదటి సంవత్సరం సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయని కోస్గి ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు బుధవారం ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బొంరాస్‌పేట్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మేడిచెట్టు తండా పరిధిలోని బోరబండ తండాకు చెందిన మోతిబాయికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు అందించారు. రవినాయక్, రాజునాయక్, వినోద్‌నాయక్, దీప్లానాయక్, సక్రియనాయక్, హన్మానాయక్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

ఘట్‌కేసర్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అన్నారు. బుధవారం పలు వార్డుల్లో రూ.3.20 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజులపాటు అభివృద్ధి పనులను ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్డియా నాయక్, కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు అకిటి శైలజాబాల్‌రెడ్డి, సామల శ్రీలతబుచ్చిరెడ్డి, బద్దం మమతాజగన్‌మోహన్ రెడ్డి, సుర్వీ రవీందర్, సరిత, సుదాలక్ష్మి, పోచమ్మ, మహెష్, రాజశేఖర్, ధనలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు అక్రం అలీ పాల్గొన్నారు.


13వ వార్డులో సీసీ రోడ్డుకు ప్రారంభోత్సవం చేస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

దోమ కేజీబీవీ తనిఖీ

దోమ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): దోమ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను బుధవారం సాయంత్రం ఎంపీడీవో మహేశ్‌బాబు, ఎంఈవో వెంకట్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

పౌష్టికాహారం పక్కదారి


దోమ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): దోమ మండల కేంద్రంలోని అంబేడ్కర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పక్కదారి పడుతుందని సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విషయం తెలుసుకున్న కాలనీవాసులు యాదగిరి, కృష్ణ, హరిబాబు, అంజిబాబు బుధవారం అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి టీచర్ నిర్మలను నిలదీశారు.

రామలింగేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

తాండూరు రూరల్, జనవరి 22, (ఆంధ్రజ్యోతి): జినుగుర్తి రామలింగేశ్వర ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. సమీపంలో చేపడుతున్న దత్తాత్రేయస్వామి ఆలయ నిర్మాణానికి సహకారం అందిస్తామన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉత్తంచంద్, మండల అధ్యక్షుడు నాగప్ప తదితరులున్నారు.


జినుగుర్తి రామలింగేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

ఆనంద్‌ది లాటరీ.. స్పీకర్‌ది హిస్టరీ


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

వికారాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ లాటరీలో వచ్చి గెలిచారని, కానీ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ది హిస్టరీ అని కాంగ్రెస్ నాయకులు ముత్తహార్ షరీఫ్, మురళి, శ్రీనుముదిరాజ్, రంగరాజు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ.. మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సుధాకర్ రెడ్డిపై చౌకబారుగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసే బాధ్యత తమపై ఉందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రెడ్యానాయక్, రమీం, యాదగిరి, జంగయ్య, శ్రీకాంత్, బందయ్య, రాజుగౌడ్, రహీం, ప్రవీణ్, రాములు, భూషణ్, నరేందర్ పాల్గొన్నారు.

హిందూవాహిని ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

బొంరాస్‌పేట్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అయోధ్య రామమందిరం నిర్మాణం పూర్తయి సంవత్సరం గడుస్తుడంటంతో హిందూ వాహిని ఆధ్వర్యంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. సాలిండాపూర్ నుంచి బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని సంగెపల్లి హనుమాన్ ఆలయం వరకు 150 బైక్‌లతో ర్యాలీ తీశారు. కార్యక్రమంలో హిందూవాహిని సభ్యులు రాజు, రమేశ్, శ్రీను, జనార్దన్, జగదీశ్, శ్రావణ్‌గౌడ్ ఉన్నారు.

పెద్దచెరువులో నీళ్లు మాయం!

(8వ పేజీ తరువాయి..)

తెలియని వ్యక్తులు తెరవడంతో చెరువు నుంచి నీరు వృథాగా బయటకు పోతోంది. ఈ విషయం పట్ల స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం గమనార్హం.

వేసవిలో తప్పని కష్టాలు

నెల రోజుల పాటు 24 గంటల పాటు నిరంతరం చెరువు నీరు కాలువల వృథాగా ప్రవహించడంతో చాలా వరకు నీరు ఖాళీ అయిపోయినట్టు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వేసవి కాలంలో బోరు బావులకు నీరందించే సామర్థ్యం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఎన్‌జీఓ, కేఎల్‌ఆర్, కిష్టాపూర్, రాఘవేంద్రనగర్ కాలనీలతో పాటు పూడూరు, రాజబొల్లారం, మునీరాబాద్, అరికలగూడ ఘనాపూర్ గ్రామాలతో పాటు శామీర్‌పేట మండలంలోని పలు గ్రామాల బోరు బావులకు భూగర్భ జలాలు అందించే సామర్థ్యం గల చెరువు సమయానికి ముందే ఖాళీ కావడంతో ఈ ప్రాంతాల ప్రజలకు వేసవిలో కష్టాలు తప్పవని పలువురు భావిస్తున్నారు.

కవితను కలిసిన బీఆర్ఎస్ నేతలు

మేడ్చల్ టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నగరంలోని కవిత ఇంటికి వెళ్లిన నాయకులు ఆమెకు పుష్పగుచ్ఛం అందజేశారు.

ఏకశిలానగర్ వద్ద పోలీసుల పికెటింగ్

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): కొర్రెముల ఏకశిలా నగర్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకూండా పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసుస్టేషన్ సీఐ రాజువర్మ తెలిపారు. ఎంపీ ఈటల రాజేందర్ ఏకశిలనగర్ ఓనర్స్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొని రియల్టర్ అనుచరులపై దాడిచేసిన విషయం తెలిసిందే. దీంతో ఎవరికీ ఇబ్బందులు కలుగొద్దని పికెటింగ్ ఏర్పాటు చేశారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

తాండూరు రూరల్, జనవరి 22, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎల్మకన్నె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పట్లోళ్ల మహిపాల్‌రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని బుధవారం ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.